RNI-TELTEL/2017/72695

10 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :217

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## తమిళనాడులో బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 10 మంది దుర్మరణం

అరియలూరు జిల్లాలో ఘటన

ఉదయం కార్మికులు అల్పాహారం తీసుకుంటుండగా ప్రమాదం

మంటల్లో చిక్కుకుపోయిన కార్మికులు

ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి చెందిన సీఎం స్టాలిన్

మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల పరిహారం

హైదరాబాద్(శుభ తెలంగాణ): తమిళనాడులో ఘోర ప్రమాదం సంభవించింది. అరియలూరు జిల్లాలోని ఓ బాణసంచా కర్మాగారం లో భారీ పేలుడు సంభవించింది. ఆ సమయంలో కార్మికులు అల్పాహారం తీసుకుంటున్నారు. పేలుడు కారణంగా మంటలు చెలరేగడంతో వారంతా కర్మాగారంలోనే చిక్కుకుపోయారు. ఈ ఘటనలో 10 మంది దుర్మరణం చెందారు. ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే బాణసంచా

వివరాలు 2లో..

## నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్లు.. రెండు చోట్లా ఒకేసారి




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ఎన్నికల్లో కామారెడ్డి, గజ్వేల్ నుంచి పోటీ చేయబోతున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 9వ తేదీన గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు చేస్తారు. నవంబర్ 9వ తేదీ ఉదయం సిద్దిపేట జిల్లా కోనాయపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గజ్వేల్ లో కేసీఆర్ మొదటి నామినేషన్ వేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కామారెడ్డిలో రెండో నామినేషన్ దాఖలు చేస్తారు. అనంతరం మూడు గంటల నుంచి ప్రారంభమయ్యే కామారెడ్డి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు.

## తెలంగాణలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

షెడ్యూల్ విడుదలైన వెంటనే అమల్లోకి వచ్చిన కోడ్

ఆగిపోనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు (రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం) కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. నవంబర్ 30న తెలంగాణలో ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయని సీఈసీ ఈ మధ్యాహ్నం ప్రకటించింది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

వివరాలు 2లో..

## ఆ మూడు రాష్ట్రాల్లోనే పోటీ... త్వరలో అభ్యర్థుల లిస్ట్




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ..మిగతా రాష్ట్రాల్లో పాగా వేసేందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా మినీ సార్వత్రిక ఎన్నికలు భావించే ఐదు రాష్ట్రాల్లో పోటీకి

వివరాలు 2లో..

## నేడు తెలంగాణకు కేంద్రమంత్రి అమిత్ షా..

అదిలాబాద్ డైట్ కాలేజీ మైదానంలో బహిరంగ సభలో పాల్గొననున్న అమిత్ షా

సాయంత్రం ఇంపీరియల్ గార్డెన్స్‌లో మేధావుల సదస్సుకు అమిత్ షా

రాత్రి ఐటీసీ కాకతీయలో బీజేపీ ముఖ్యనేతలతో భేటీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రేపు తెలంగాణకు రానున్నారు. ఆయన అధికారిక షెడ్యూల్ ఖరారైంది. రేపు మధ్యాహ్నం అదిలాబాద్‌లోని డైట్ కళాశాల మైదానంలో జరగనున్న బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్‌లోను అదే రోజు అమిత్ షా సభ నిర్వహించాలని బీజేపీ భావించింది. కానీ ఈ సభ రద్దయింది. దీనికి బదులు సిఖ్ విలేజ్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగే మేధావుల సదస్సులో అమిత్ షా పాల్గొంటారు. ఆ తర్వాత సాయంత్రం ఏడున్నర గంటలకు తెలంగాణ బీజేపీ ముఖ్యనేతలతో ఐటీసీ

వివరాలు 2లో..

## పాలస్తీనాకు కాంగ్రెస్ మద్దతు.. సీడబ్ల్యూసీలో తీర్మానం!




హైదరాబాద్(శుభ తెలంగాణ): పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ ఇజ్రాయెల్ ప్రజలపై చేసిన క్రూరమైన దాడులను ఖండించిన ఒక రోజు తర్వాత, సోమవారం పాలస్తీనియన్లకు మద్దతుగా కాంగ్రెస్ బహిరంగంగా ముందుకు వచ్చింది. ఈరోజు జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)

వివరాలు 2లో..

## రేపో మాపో పులి బయటకు వస్తుంది... కేసీఆర్ లెక్కలు తీస్తున్నారు

### పరకాల సభలో కేటీఆర్

పులి వచ్చాక నక్కలన్నీ తొర్రలకే పోతాయని ఎద్దేవా

కాంగ్రెస్ 60 ఏళ్లు మనల్ని వేధించిందన్న కేటీఆర్

వచ్చే ఎన్నికలు ఏకపక్షమేనన్న కేటీఆర్

బీఆర్ఎస్ సెంచరీ కొట్టడం ఖాయమన్న మంత్రి




హైదరాబాద్(శుభ తెలంగాణ): రేపో మాపో పులి బయటకు వస్తుందని, అది బయటకు వచ్చాక ఇప్పుడు ఎగిరెగిరి పడుతున్న నక్కలన్నీ మళ్లీ తొర్రలకే పోతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. పరకాలలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలో రూ.200 పెన్షన్ ఇస్తే కేసీఆర్ దానిని పదిరెట్లు పెంచారన్నారు. కాంగ్రెస్ హయాంలో 29 లక్షల మందికి పెన్షన్లు వచ్చేవని, ఇప్పుడు 46 లక్షల మందికి వస్తున్నాయన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ ఎగిరెగిరి పడుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, ఇవాళ ఎగిరెగిరి పడుతున్న, నీలుగుతున్న నక్కలు, మూలుగుతున్న తోడేళ్లు అంన్నీ మళ్లా తొర్రలకే పోతాయన్నారు. ఎన్నికల సమయంలో ఏమేం చేయాల్లన్న దానిపై కేసీఆర్ అన్ని లెక్కలు తీస్తున్నారన్నారు. ఎందుకంటే మనం ఏం మాట్లాడినా బాధ్యతతో మాట్లాడుతామని, కానీ కాంగ్రెస్ వాళ్లకు బాధ్యత లేదన్నారు. నెత్తి వాళ్లది కాదు, కత్తీ వాళ్లది కాదు ఎటుపడితే అటు గీకుతాడని చురకలు అంటించారు. కాంగ్రెస్ గెలిచేది లేదు, పీకేది లేదన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్లు మనల్ని వేధించిందన్నారు. ఇవాళ వచ్చి ప్రశ్నలు వేస్తుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికలు ఏకపక్షమేనని, బీఆర్ఎస్‌కు భారీ విజయం ఖాయమన్నారు. మంచి చేసే బీఆర్ఎస్‌కు ప్రజలు హ్యాట్రిక్ విజయం అందిస్తారన్నారు. 2014లో తెలంగాణను నడిపించింది ఉద్యమ చైతన్యమని, 2018లో గెలిపించింది సంక్షేమ సంబరమని, 2023లో శాసించేది సమగ్ర ప్రగతి ప్రస్థానమన్నారు. సమరానికి ముందే కాంగ్రెస్ అస్త్ర సన్యాసం చేసిందని, బీజేపీ కాడి పడేసిందన్నారు. ఈసారి బీఆర్ఎస్ సెంచరీ కొట్టడం ఖాయమన్నారు.

# తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్

## డిసెంబర్ 3న కౌంటింగ్




మరో నాలుగు రాష్ట్రాల్లో కూడా నవంబర్ లోనే ఎలక్షన్స్

5 రాష్ట్రాల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన సీఈసీ

డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తామన్న రాజీవ్ కుమార్

### ముఖ్యమైన తేదీలు..

ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల: నవంబర్ 3

నామినేషన్ల స్వీకరణకు గడువు తేదీ: నవంబర్ 10

నామినేషన్ల స్క్రూటినీ: నవంబర్ 13

నామినేషన్ల ఉపసంహరణ: నవంబర్ 15

పోలింగ్ తేదీ: నవంబర్ 30

కౌంటింగ్ తేదీ: డిసెంబర్ 3

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలను నవంబర్ 30న నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తెలంగాణతో పాటు మిజోరం, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3న ఫలితాలు ప్రకటిస్తామని తెలిపింది. ఈమేరకు సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్ గోయల్ పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ అధికారులు ఐదు రాష్ట్రాలలో పర్యటించారని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. రాజకీయ పార్టీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారని వివరించారు. ఐదు రాష్ట్రాలలో మొత్తం 679 అసెంబ్లీ స్థానాలు, 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. ఓటింగ్ కోసం 1.77 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మిజోరంలో మొత్తం 8.52 లక్షల మంది ఓటర్లు, ఛత్తీస్‌గఢ్‌లో 2.03 కోట్ల మంది, మధ్య ప్రదేశ్‌లో 5.6 కోట్ల మంది, రాజస్థాన్‌లో 5.25 కోట్ల మంది, తెలంగాణలో 3.17 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు.

# బీఆర్ఎస్ దూకుడు.. అక్టోబర్ 15 మేనిఫెస్టో..అభ్యర్థులకు బీఫారాలు..




తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచింది. అక్టోబర్ 15వ తేదీన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులతో తెలంగాణ భవన్ లో సీఎం కేసీఆర్ సమావేశం కానున్నారు. అదే రోజు బీఆర్ఎస్ అభ్యర్థులకు బి ఫారాలను అందజేయనున్నారు. తెలంగాణ ఎన్నికల్లో పాటించాల్సిన నియమ నిబంధనలు.. తదితర అంశాలపై అభ్యర్థులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారు.

అంతేకాదు బీఆర్ఎస్ మేనిఫెస్టోను కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 15వ తేదీనే విడుదల చేయనున్నారు. ఆ తర్వాత అదేరోజు (అక్టోబర్ 15) న హైద్రాబాద్ నుంచి బయలుదేరి... హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సాయంత్రం 4 గంటలకు సీఎం కేసీఆర్ పాల్గొంటారు.

**సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటనలు**

అక్టోబర్ 16వ తేదీ జనగామ, భువనగిరి నియోజకవర్గాల కేంద్రాల్లో బీఆర్ఎస్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. 17న సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తారు. అక్టోబర్ 18న మధ్యాహ్నం 2 గంటలకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో.., అదే రోజు సాయంత్రం 4 గంటలకు మేడ్చల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభల్లో సిఎం పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

**కేసీఆర్ నామినేషన్లు ..**

తెలంగాణ ఎన్నికల్లో కామారెడ్డి, గజ్వేల్ నుంచి పోటీ చేయబోతున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 9వ తేదీన గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు చేస్తారు. ఇందులో భాగంగా నవంబర్ 9వ తేదీ ఉదయం సిద్దిపేట జిల్లా కోనాయపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గజ్వేల్ లో కేసీఆర్ మొదటి నామినేషన్ వేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కామారెడ్డిలో రెండో నామినేషన్ దాఖలు చేస్తారు. అనంతరం మూడు గంటల నుంచి ప్రారంభమయ్యే కామారెడ్డి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు.

## అభ్యర్థులెవరో?.. కాంగ్రెస్, బీజేపీలో నేతల్లో ఉత్కంఠ

హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. పోలింగ్ తేదీకి సరిగ్గా 50 రోజుల గడువు ఉంది. అధికార బీఆర్ఎస్ పార్టీ 115 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మిగతా నాలుగు చోట్ల కూడా ఎవరు పోటీ చేస్తారనేది హింట్ ఇచ్చింది. దాంతో వారు ఎన్నికల ప్రచార బరిలో నిలిచారు. బీఎస్పీసైతం 20 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించాయి. కానీ ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించలేదు. కామ్రేడ్లు కాంగ్రెస్ పిలుపు కోసం వెయిటింగ్ మోడ్ లో ఉన్నారు. హస్తం నుంచి పిలుపొస్తే.. సీట్లెన్నో మాట్లాడుకుందామనే ధోరణిలో ఉన్నారు. పలురకాల ప్రతిపాదనలతో సిద్ధంగా ఉన్నా హస్తం పార్టీ నుంచి ఆహ్వానం రావడం లేదు. ఇక పోతే నిన్నటి వరకు కాంగ్రెస్ లో విలీనం అవుతుందనుకున్న వైఎస్సార్టీపీ అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమైంది. ఇందుకోసం ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది.

**ముందుకు కదలని కాంగ్రెస్ జాబితా..**

చర్చోపర్చలు.. రకరకాల డిమాండ్లు.. విభిన్న సర్వేలు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 119 స్థానాల ఆశావహుల నుంచి పీసీసీ దరఖాస్తులు ఆహ్వానించగా వెయ్యికిపైగా దరఖాస్తులు వచ్చాయి. వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం తమకు 34 సీట్లు కేటాయించాలని బీసీ నేతలు పట్టుబట్టుతున్నారు. టీం ఓబీసీగా ఏర్పడి అగ్రనేతలను, స్క్రీనింగ్ కమిటీని కలిసి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.
మరో వైపు మైనార్టీ నేతలు పాతబస్తీ బయట ఆరు సీట్లు కావాలని కోరుతున్నారు. కర్నాటక స్టైల్ లో తమ సత్తా చూపుతామని చెబుతున్నారు. మరో వైపు మహిళా నేతలు తమకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని స్క్రీనింగ్ కమిటీకి విన్నవించారు. ఈ పరిణామాల మధ్య కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలు మరో డిమాండ్ తెరపైకి తెచ్చారు. తమకు ఎట్టి పరిస్థితిలో 12 సీట్లు కేటాయించాలంటున్నారు.

## కామ్రేడ్లకు నాలుగు సీట్లు మాత్రమే : కాంగ్రెస్ నిర్ణయం ఇదేనా



హైదరాబాద్ : తెలంగాణకు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో సీపీఎం, సీపీఐ పార్టీలతో కాంగ్రెస్ పొత్తుపై ఓ క్లారిటీ వచ్చింది. ఆయా పార్టీలకు చెరో రెండు స్థానాలు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ముందుగా రెండు పార్టీలకు చెరోక సీటు ప్రతిపాదనను కాంగ్రెస్ తీసుకురాగా అందుకు కామ్రేడ్లు తిరస్కరించారు. దీంతో చెరో రెండు స్థానాలు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. సీపీఐకి కొత్తగూడెం, మునుగోడు, సీపీఎంకు భద్రాచలం, మిర్యాలగూడలను కేటాయించినట్లుగా తెలుస్తోంది. భద్రాచలంలో కాంగ్రెస్ కు సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ సీపీఎం కి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఇక ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖమ్మం నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నుంచి, తుమ్మల నాగేశ్వర్ రావు పాలేరు నుంచి బరిలోకి దిగుతున్నట్లుగా సమాచారం. అటు సీనియర్ నేత పోడెం వీరయ్యను పినపాక స్థానం నుంచి నిలబెట్టాలని అధిష్టానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## తెలంగాణలో ఎన్నికల కోడ్... ఓ కారులో రూ.5 లక్షల నగదు స్వాధీనం

**తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ విడుదల**

**తనిఖీలు మొదలుపెట్టిన పోలీసులు**

**ఖమ్మం జిల్లా వైరా వద్ద ఓ కారులో రూ.5 లక్షల నగదు పట్టివేత**

**కారులో పశ్చిమ గోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రాజేశ్వరి**



అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. పోలీసులు తనిఖీలకు తెరలేపారు. ఖమ్మం జిల్లా వైరాలో పోలీసుల తనిఖీలో పశ్చిమ గోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రాజేశ్వరి నుంచి రూ.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. కారులో ఆ నగదు తరలిస్తుండగా, ఆ నగదుకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని పోలీసులు గుర్తించారు. ఏలూరు నుంచి వ్యవసాయ భూమికి చెందిన డబ్బులు హైదరాబాద్ తీసుకెళుతున్నానంటూ రాజేశ్వరి పోలీసులకు తెలిపారు. దీనిపై పోలీసులు స్పందిస్తూ... పశ్చిమ గోదావరి నుంచి వచ్చిన ఓ కారులో రూ.5 లక్షలు లభ్యమయ్యాయని తెలిపారు. ఆ మహిళ సరైన పత్రాలు చూపించకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. స్వాధీనం చేసుకున్న రూ.5 లక్షలను ఐటీ అధికారులకు అప్పగిస్తామని వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లాలంటే అనుమతులు తప్పనిసరి అని పోలీసులు స్పష్టం చేశారు

# కోరిన కోర్కెలను తీర్చే ఇందిర ఏకాదశి... అక్టోబర్ 10న ఏ దేవుడిని పూజించాలి..



అక్టోబర్ 10 ఇందిర ఏకాదశి రోజు ఉపవాసం ఉండి శ్రీమన్నారాయణుడుని పూజిస్తే సకల కోరికలు నెరవేరతాయి..సకల కష్టాలు తొలిగిపోతాయని పురాణాల కథనం. ఈ ఇందిర ఏకాదశి విశిష్టత గురించి శ్రీకృష్ణ ధర్మరాజుల సంవాద రూపంలో బ్రహ్మవైవర్త పురాణంలో వివరించబడింది. శ్రీమహావిష్ణువు రూపమైన శాలిగ్రామాన్ని ఇందిరా ఏకాదశి నాడు పూజిస్తారని పండితులు చెబుతున్నారు ఈసారి ఇందిరా ఏకాదశి వ్రతాన్ని 2023 అక్టోబర్ 10వ తేదీ మంగళవారం నిర్వహించనున్నారు. ఇందిరా ఏకాదశి రోజున ఉపవాసం ఉండటం ద్వారా భక్తులు విష్ణువు అపారమైన అనుగ్రహాన్ని పొందుతారని నమ్ముతారు. మనిషి జనన మరణ బంధాల నుండి కూడా విముక్తి పొందుతారు. ఈ వ్రతమున శ్రీ హరిని ఆచారాల ప్రకారం పూజించాలి. ఒకసారి ధర్మరాజు దేవదేవునితో ఓ కృష్ణా! మధుసూదనా! భాద్రపద కృష్ణపక్షంలో వచ్చే ఏకాదశి పేరేమిటి? ఆ ఏకాదశి పాలనకు ఉన్నట్టి నియమనిబంధనలు ఏమిటి? ఆ వ్రతపాలన వలన కలిగే లాభమేమిటి?" అని ప్రశ్నించాడట. ధర్మరాజు అడిగిన ప్రశ్నలకు శ్రీకృష్ణుడు ఈ విధంగా సమాధానమిచ్చాడని స్కంద పురాణంలో తెలిపారని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. ఈ ఏకాదశి పేరు ఇందిర ఏకాదశి. దీనిని విధిగా పాటించడము ద్వారా మనుజుడు తన పితృదేవతలను ఉద్ధరించగలుగుతాడు. అంతే కాకుండ అతని సమస్త పాపాలు నశిస్తాయని ధర్మారాజు ప్రశ్నకు శ్రీకృష్ణుడు చెప్పాడని పురాణాలు చెబుతున్నాయి.

**ఇందిర ఏకాదశి విశిష్టత గురించి.**

వ్రత విధానం గురించి ఇంద్రుడికి నారదుడు చెప్పాడు. ఏకాదశి రోజున( అక్టోబర్ 10) తెల్లవారు ఝామునే మేల్కొని స్నానం చేసి.. ఉపవాసం ఉండాలి. ఓ పద్మనేత్రుడా... నేను నిన్ను ఆశ్రయిస్తున్నాను" అని పలికి భగవంతుని స్తుతించాలని పూజారులుచెబుతున్నారు. తరువాత మధ్యాహ్నవేళ సాలగ్రామశిల ఎదురుగా విధిపూర్వకముగా పితృతర్పణాలు చేయాలి. తదనంతరం బ్రాహ్మణులకు చక్కగా భోజనం పెట్టి దక్షిణలతో సంతృప్తి పరచాలి. పితృతర్పణ కార్యంలో పదార్థాలను గోవులకు పెట్టాలి. ఆ రోజు అతడు చందన పుష్ప ధూపదీప నైవేద్యాలతో హృషీకేశుని అర్చించాలి.
శ్రీ కృష్ణుని నామరూపగుణ లీలాదుల శ్రవణకీర్తనలతో, స్మరణముతో ఆ రాత్రి జాగరణ చేయాలి. మర్నాడు అతడు శ్రీహరిని అర్చించి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. తదనంతరం కుటుంబ సభ్యులు , బంధు మిత్రులతో కలిసి నిశ్శబ్దంగా వ్రతపారాయణం చేస్తూ భోజనం చేయాలి. ఇలా ఈ ఏకాదశి వ్రతాన్ని పాటిస్తే పితృలు నిశ్చయంగా విష్ణులోకానికి వెళతారని నారద మహర్షి ఇంద్రుడికి చెప్పాడు.
నారదుడు .. ఇంద్రసేనుడికి ఏం చెప్పాడంటే తరువాత ఇంద్రసేనుడు నారదముని ఆదేశానుసారమే సంతానము, బంధువులు, మిత్రులతో గూడి నిష్టగా ఇందిర ఏకాదశిని పాటించాడు. ఆ వ్రతమహిమ కారణంగా ఆకాశం నుండి పుష్పవృష్టి కురిసింది. ఇంద్రసేనుని తండ్రి గరుడవాహనారూఢుడై విష్ణుపదాన్ని చేరుకున్నాడు. తరువాత రాజర్షియైన ఇంద్రసేనుడు ఎటువంటి అడ్డంకులు లేకుండా రాజ్యపాలనము చేసి, చివరకు రాజ్యాన్ని తన పుత్రునికి అప్పగించి తాను భగవద్ధామానికి వెళ్ళిపోయాడు. ఇందిర ఏకాదశి మహిమే ఇటువంటిది. ఈ ఇందిర ఏకాదశి మహిమను చదివేవాడు, వినేవాడు సమస్త పాపముక్తుడై చివరకు విష్ణుపదాన్ని చేరుకుంటాడు.

## పాలస్తీనాకు కాంగ్రెస్ మద్దతు.. సీడబ్ల్యూసీలో తీర్మానం!

- మొదటి పేజి తరువాయి

సమావేశంలో పాలస్తీనా–ఇజ్రాయెల్ వివాదంపై విచారం వ్యక్తం చేస్తూ కాల్పుల విరమణను డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. సీడబ్ల్యూసీ 7 పాయింట్ల తీర్మానంలో చివరి అంశం పాలస్తీనా ప్రజల హక్కులకు మద్దతు ఇస్తుంది. పాలస్తీనా ప్రజల హక్కుల కోసం తమ మద్దతును తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ తీర్మానించింది. కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానంలోని పాయింట్ 7 ఇలా ఉంది. "మధ్యప్రాచ్యంలో చెలరేగిన యుద్ధంలో వెయ్యి మందికి పైగా మరణించినందుకు సీడబ్ల్యూసీ తన తీవ్ర విచారం, వేదనను వ్యక్తం చేస్తుంది. సీడబ్ల్యూసీ పాలస్తీనా ప్రజలకు భూమి, స్వయం–పరిపాలన, ఆత్మగౌరవం, గౌరవంతో జీవించే హక్కుల కోసం దాని దీర్ఘకాలిక మద్దతును పునరుద్ఘాటిస్తుంది. ప్రస్తుత సంఘర్షణకు దారితీసే అనివార్య సమస్యలతో సహా తక్షణ కాల్పుల విరమణ, చర్చలను పునఃప్రారంభించాలని సీడబ్ల్యూసీ పిలుపునిచ్చింది.
మీడియా నివేదికల ప్రకారం.. హమాస్, ఇజ్రాయెల్ రక్షణ దళాల మధ్య జరిగిన పోరులో మొత్తం 1,200 మంది మరణించారు. ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య వివాదం పరిష్కారం కోసం చర్చలు కొనసాగించాల్సిన అవసరాన్ని కాంగ్రెస్ పార్టీ నొక్కి చెప్పింది. కాంగ్రెస్ సోషల్ మీడియాలో తన పోస్ట్‌లో.. ఇజ్రాయెల్ ప్రజల చట్టబద్ధమైన జాతీయ భద్రతా ప్రయోజనాలకు భరోసా ఇస్తూ చర్చల ప్రక్రియ కొనసాగాలని పేర్కొంది. ఏ రకమైన హింస అయినా పరిష్కారాలను అందించదని వెల్లడించింది. ఈ తీర్మానంపై బీజేపీ నేత అనిల్ ఆంటోనీ మండిపడ్డారు.ఇజ్రాయెల్ తన కార్యకలాపాలను నిరంతరం నిర్వహిస్తూ ఉగ్రవాదులను అంతమొందించడం గమనార్హం. ఇజ్రాయెల్ భద్రతా దళాలు ట్విట్టర్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం, ఇజ్రాయెల్ ఇప్పటివరకు 653 లక్ష్యాలపై దాడి చేసింది. ఇజ్రాయెల్ గాజాకు విద్యుత్, నీటి సరఫరాలను కూడా నిలిపివేసింది.హమాస్ యోధులను అంతమొందించే పోరాటంలో మూడవ రోజున గాజా స్ట్రిప్ సమీపంలోని దక్షిణ ప్రాంతాలపై నియంత్రణ సాధించినట్లు ఇజ్రాయెల్ సైన్యం సోమవారం ప్రకటించింది.

## తెలంగాణలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

- మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణలో ఈ మధ్యాహ్నం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఆగిపోనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే షెడ్యూల్ చేసుకున్న కార్యక్రమాలకు కూడా బ్రేక్ పడింది. ఈరోజు ట్రైబల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్, రాంజీగోండు స్మారక ట్రైబల్ మ్యూజియం శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే ఎన్నికల కోడ్ రావడంతో ఆ కార్యక్రమాలు నిలిచిపోయాయి. కోడ్ నేపథ్యంలో ప్రభుత్వాల పరంగా ఎలాంటి అధికారిక ప్రకటనలు, జీవోలు జారీ చేసేందుకు వీలు ఉండదు.

## తమిళనాడులో బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 10 మంది దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

కర్మాగా రం వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేసేందుకు శ్రమించారు. బాణసంచా తయారీ కేంద్రం లోపల చిక్కుకున్న కార్మికులను స్థానికుల సాయంతో బయటికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. వెట్రియూర్ కు చెందిన రాజేంద్రన్ ఈ బాణసంచా కర్మాగారం యజమాని. పదేళ్ల కిందట ఈ తయారీ కేంద్రాన్ని స్థాపించారు. కాగా, బాణసంచా కర్మాగారంలో పేలుడు ఎందుకు జరిగిందన్నది ఇంకా తెలియరాలేదు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే తమిళనాడు సీఎం స్టాలిన్ దిగ్భ్రాంతికి గురయ్యారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రగాయాలపాలైన వారికి రూ.1 లక్ష, ఓ మోస్తరు గాయాలకు గురైనవారికి రూ.50 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.

## ఆ మూడు రాష్ట్రాల్లోనే పోటీ... త్వరలో అభ్యర్థుల లిస్ట్

- మొదటి పేజి తరువాయి

సై అంటోంది. అక్టోబర్ 9వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిన నేపథ్యంలో..ఏ ఏ రాష్ట్రాల్లో పోటీ చేయబోతున్నామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆమ్ ఆద్మీ పార్టీ మూడు రాష్ట్రాల్లో పోటీ చేయబోతుందని అరవింద్ కేజ్రీవా వెల్లడించారు. ఛత్తీస్ ఘడ్ , రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పోటీకి సిద్దమని కేజ్రీవాల్ ప్రకటించారు. వీలైనంత త్వరగా ఈ రాష్ట్రాలలో ఉన్న అన్ని అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరోవైపు ఆప్ పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. అయితే ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఈ మూడు రాష్ట్రాల్లో ఆప్ కాంగ్రెస్?తో కలిసి పోటీ చేస్తుందా..లేక ఒంటరిగా బరిలోకి దిగుతుందా అన్నది తెలియాల్సి ఉంది.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కు సన్మానం



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల్ అల్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణ యాదవ్ కు రాయికోడ్ మండల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నియమించినందుకు అల్లాపూర్ గ్రామ ప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న నారాయణకు పదవి రావడం సంతోషకరమని, కష్టపడి పని చేసే వారిని గుర్తించడం అభినందనీయమని అన్నారు. అనంతరం నారాయణ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పెద్దలు నన్ను గుర్తించి మార్కెట్ యార్డులో నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి రైతుకు చేయూతనందిస్తానని తెలిపారు. మార్కెట్ యార్డ్ లో పదవి ఇచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, సంగమేశ్, సాయి, గురెంధర్, చౌకత్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

- ప్రతి కుటుంబంలో మహిళను మహాలక్ష్మి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..
- టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సుబ్బూరు మల్లిక, ఉపాధ్యక్షురాలు దొంసరి లావణ్య, లక్మల కల్పనవెంకటేష్ ఆధ్వర్యంలో ఇర్లపల్లి జయమ్మ సోమవారం మధ్యాహ్నం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో తొర్రూర్ క్యాంప్ కార్యాలయంలో వందలాది మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరరు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళా కుటుంబాలలో సంతోషాన్ని చూడడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మహిళలను లక్షాధికారి చేస్తామని చెప్పి భిక్షాధికారులుగా మార్చారని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని మహిళలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ప్రతి పేద మహిళలకు నెలకు 2500 రూపాయల మహిళా భృతి, ఇల్లు లేని నిరుపేద మహిళలకు 5 లక్షల రూపాయలు, భూమిలేని మహిళా రైతులకు రైతుబంధు అమలు, వృద్ధ మహిళలకు ఆసరా కింద నెలకు 4000/-, 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత విద్యుత్ అందజేస్తామని తెలియజేశారు. ప్రతి కుటుంబంలోని మహిళలందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, జి. కల్పన, దూసరి లావణ్య, పుష్పలత, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సుబ్బురు పాండు, పోచారం గ్రామ కాంగ్రెస్ సీనియరు నాయకులు తాళ్లపల్లి వెంకటేష్, రామారావు (శ్రీశైలం), చింతాకుల శివ, కాటం కిషోర్, లింగం, మహేష్, రాకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంకు

- భీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలి
- పోచంపల్లి బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం




**వలిగొండ శుభ తెలంగాణ :** ఖాతాదారులు పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కల్పిస్తున్న జిజెపిఎ, పిఎంజెజెబివై,
పిఎంఎస్బివై బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి కో- పరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోచంపల్లి బ్యాంకు సేవింగ్ ఖాతాదారుడు చుటుకుల అంబదాస్ కు పిఎంజెజెబివై బీమా పాలసీ ద్వారా మంజూరు చేసిన
2 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు సోమవారం నాడు పంపిణీ చేశారు. సందర్భంగా చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా నిబంధనలు పాటిస్తూ పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ ఖాతాదారులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పోచంపల్లి బ్యాంక్ అందిస్తున్న సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. త్వరలో రంగారెడ్డి జిల్లాలో ఎల్బీనగర్ హయత్ నగర్ లో కొత్తగా పోచంపల్లి బ్యాంకు బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, పోచంపల్లి బ్రాంచ్ మేనేజర్లు రాక్ష శ్రీనివాస్ తూర్పు చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మాలోత్ నెహ్రూ నాయక్ కి టికెట్ రావాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీష్ ప్రత్యేక పూజలు.



**డోర్నకల్ శుభ తెలంగాణ :** సీరోల్ మండలం మన్నెగుడెం గ్రామం లోని శివాలయం లో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నెహ్రూ నాయక్ టికెట్ రావాలని మరియు మహబూబాద్ కాంగ్రెస్ టికెట్ మాజీ కేంద్ర మంత్రి వర్యులు బలరాం నాయక్ రావాలని కుటుంబ సమేతంగా పవిత్ర సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జగదీష్ నాయక్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోర్నకల్ నియోజవర్గం ప్రతి గ్రామంలో ప్రతి గిరిజన తండాలకు ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలు గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమాహిక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్నా

- సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- గ్రామాలలో మంగళహారతులతో స్వాగతం
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ నుంచి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలో చలమల్ల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర సోమవారం రెండో రోజు కొనసాగింది. మండలంలోని పీపల్ పహాడ్ గ్రామం నుంచి ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర అల్లాపురం, ఎనగంటితండ, దుబ్బతండ, కొయ్యలగూడెం, దేవలమ్మ నాగారం గ్రామాల మీదుగా సాగింది. డప్పు వాయిద్యాలతో, బాణాసంచాతో గ్రామాల్లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు పొత్తులో ఇతర పార్టీకి మునుగోడు ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించారని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. మునుగోడు నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను పోటీలో ఉంటున్నానని సుస్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని, అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ కు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి రూ. 5లక్షలు, రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదగోని శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్, పన్నాల రాజిరెడ్డి, యాస నరసింహారెడ్డి, బత్తుల శ్రీహరి, ముప్పిడి సైదులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊదరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఓబిసి సెల్ అధ్యక్షుడు నల్లెంకి వెంకటేష్ గౌడ్, అరవింద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి అరుణ్ కుమార్, జనార్దన్ రెడ్డి, రాజు నాయక్, ఎర్రగుంట వెంకటేశం, జక్క యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం.

- నవంబర్ 30న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారు.
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు నునావత్.రమేష్ నాయక్.

**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్.రమేష్ నాయక్ మాట్లాడుతూ,వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఓరిగింది ఏమీలేదని దళిత బంధు పేరుతో దళితులను మోసం చేశారని, డబల్ బెడ్ రూమ్ లోని, తెలంగాణలో మధ్యతరగతి కుటుంబాలను మోసం చేస్తూ,రైతుల అంటూ,విద్యార్థుల చేశామని చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కరిని కల్వకుంట్ల కుటుంబం మోసపూరిత మాటలతో పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నెట్టుకుంటూ వచ్చారు. ఈ 10 సంవత్సరాల లేని ప్రేమ ప్రజలపై చివరి నెలలో మోసం చేయడానికి బీసీ బందు, గృహలక్ష్మి అని మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అయోమయానికి గురి చేశారని నవంబర్ 30న ప్రజలు బి ఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని రమేష్ నాయక్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 6 గ్యారెంటీ కార్డుల మీద తొలి సంతకం ఉంటుందని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇంతకుముందు మీడియా సమావేశంలో తెలియజేయడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకుబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, గాజుల గట్టు గ్రామ సర్పంచ్ పడిగే వసంత, గాజుల గట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లికట్టే వెంకన్న, మండల నాయకులు గోపగని యదగిరి గౌడ్,సుర గంగయ్య, గుర్రం సుదర్శన్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి జావేద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలోబూత్ స్థాయి కమిటీ సన్నాహక సమావేశం





**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయి కమిటీ సన్నాహక సమావేశం జరిగింది. నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులూ టీపీసీసీ ప్రతినిధి కొలన్. హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహాలు, అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టడం, పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు సహా ఇతర హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ప్రధానంగా చర్చించారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు క్షేత్రస్థాయిలో సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు కొలన్. హన్మంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాలు, ప్రచార సమావేశాలు వంటివి సోషల్ మీడియాలో వెంటనే అప్లోడ్ చేసేలా ప్రతి ఒక్కరు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు. బూత్‌ల వారీగా కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు కాంగ్రెస్ హామీలు, పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ.. కాంగ్రెస్ గెలుపుకు శాయశక్తులా శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**శుభ తెలంగాణ :** మద్దిరాల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ ఎస్ యూ ఐ మద్దిరాల మండల అధ్యక్షుడు సుల్తా నరేష్ మాట్లాడుతూ... జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైనదని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని బిజెపి టిఆర్ఎస్ ఇద్దరు కలిసి మమేకమై శంకుస్థాపన చేస్తూ కొబ్బరికాయలు కొడుతూ ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేసారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది ఏం చేయలేమంటూ దాటేస్తున్నారు. కావున ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చాలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు జగదీష్ సబ్బు అనిల్ శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 14 వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం ,డ్రైనేజీ నిర్మాణం పనులకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ సంద గళ్ల విజయసతీష్ గౌడ్, ఆలే నాగరాజు, షాదిఖాన చైర్మన్ ఎండి ఖలీల్ ,వీరమల్ల యాదయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వాహనాలకు సైరన్ ఉంటే చట్టరీత్యా నేరం.

ప్రభుత్వ వాహనాలకు మాత్రమే.

తాశీల్దార్ అశోక్ కుమార్, ఎస్సై రాణా ప్రతాప్.

**శుభ తెలంగాణ :** గూడూరు మండలంలోని ప్రైవేట్ వాహనాలు,ప్రభుత్వ వాహనాలకు ఉపయోగించే సైరన్లు ప్రైవేటు వాహనాలు కూడా పెట్టుకోని ఉపయోగిస్తున్నారని ఇది చట్టపరమైన నేరమని తాసిల్దార్ దృష్టికి వచ్చినదని ఇకపై ఎవరైనా ప్రైవేట్ వాహనాలకు సైరన్లు పెట్టుకొని తిరుగుతే చట్టపరంగా శిక్షలకు బలైతారని, ప్రభుత్వ వాహనాలకు మాత్రమే సైరన్ల ను ఉపయోగించాలని దీనిని అతిక్రమిస్తే పోలీస్ పరంగా రెవెన్యూ పరంగా శిక్షలకు గురి అవుతారని గూడూరు మండల తాసిల్దార్ అశోక్ కుమార్, ఎస్సై రానా ప్రతాప్ లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ప్రజా సంక్షేమమే మా లక్ష్యం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. దోమలపై యుధంలో భాగంగా సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లో మాజి కార్పొరేటర్లు, అధ్యక్షులతో క్యాంపు కార్యాలయంలో తమ సొంత నిధులతో డివిజన్ల అవసరాల కోసం పాగింగ్ మిషన్లను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి డివిజన్లో వారిగా ఒక్కొక్కటి ఫాగింగ్ మిషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దోమలపై యుద్ధం జరగాలంటే దోమలను తరిమికొట్టాలి అందుకే దోమలపై దండయాత్ర చేపట్టాం ప్రజలు చైతన్యవంతులై సహకరించాలని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. దోమల కారణంగా ప్రాణపాయమైన డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వచ్చి వైద్యం కోసం లక్షల రూపాయలలో ఖర్చవుతుందని అన్నారు. దోమలను నివారించగలిగితే కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉండొచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రస్తుతం జ్వరం దగ్గు జలుబు ఇతర లక్షణాలతో బాధపడటం వారు రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా



లక్షణాలతో జాగ్రత్త పడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆచరిస్తే దోమలపై యుద్ధం సాధించినట్టే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్ గుప్త, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, సాగర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్మెట్ డిప్యూటీ తాసిల్దార్ గా వై. రామకృష్ణ..



**అబ్దుల్లాపూర్మెట్ శుభ తెలంగాణ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం లో ఎమ్మార్వో రవీందర్ దత్తు సమక్షంలో డిప్యూటీ తాసిల్దారుగా వై. రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంతకుముందు శంషాబాద్ మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి ఇప్పుడు ప్రమోషన్ లో అబ్దుల్లాపూర్మెట్ మండలంకు డిప్యూటీ తాసిల్దార్ గా రావడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాసిల్దార్ కార్యాలయంలో పనులు సజావుగా జరగడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను వారు పంపిణీ చేశారు.

## జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గా విక్రమ్ గౌడ్ ప్రమాణస్వీకారం



**శుభ తెలంగాణ :** రెండవసారి జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గా సోమవారం రోజున మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు మరొక్కమారు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు ఎల్లప్పుడు రుణపడి ఉంటానునాని మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన కుసంగీ పత్తిగారి విక్రమ్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు

## ప్రభుత్వ కొలువులు సాధించిన కుటుంబాలని సన్మానించిన సర్పంచ్



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల విడుదలైన పోలీస్ శాఖలో,ఉద్యోగం పొందిన,సందర్భంగా సోమవారం రామచంద్రపురం సర్పంచ్ పూలబోయిన వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో తల్లిదండ్రులకు, వారి పిల్లలు,గుగులోత్ వెంకన్న-శాంతి ల,కుమారుడు "హరీష్ కి,భూక్య కోట్యా -సాలీకి కుమారుడు "నరేష్ కి, అదేవిధంగా ఒకే ఇంట్లో ముగ్గురికి,వంగ సోమనర్సయ్య - మల్లమ్మ కుమారులు మరియు కోడలు"మహేష్బీ, శివబీ భార్గవిలకు సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు వారిని ఘనంగా సన్మానం చేయటం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల శ్రేమపలితంగా పిల్లల పట్టుదలతో మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.అలాగే వీరిని ఆదర్శంగా తీసుకొని మన గ్రామపంచాయతీ కి,మంచిపేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, యువత,పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరాం వర్ధంతి వేడుకలు

● బిఎస్పి మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్

**చౌటుప్పల్ . శుభ తెలంగాణ :** చౌటుప్పల్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షిరాం 17వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాజ్యాంగం రాసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అయితే, రాజ్యాంగాన్ని కాపాడడానికి వచ్చిన జాతీయ పార్టీ బిఎస్పీ పార్టీ ఒకటే అన్నారు. రాబోయే రోజులలో మహనీయుల ఆశయాలను నెరవేరుస్తూ బహుజన రాజ్యాన్ని స్థాపిస్తామన్నారు. బీఎస్పీ పార్టీ స్థాపించి, బహుజనుల కోసం కాల్షియం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మస్కు నరసింహ, మారయ్య, మునుగోడు నియోజకవర్గ మహిళా కన్వీనర్



కత్తుల పద్మ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరసింహ, నియోజకవర్గ కోశాధికారి కత్తుల పరమేష్, మున్సిపల్ అధ్యక్షుడు లింగస్వామి, ఉపాధ్యక్షులు నరసింహ, మండల ఉపాధ్యక్షుడు మాద రమేష్, చుక్క రాములు, ఉదయ్, తరుణ్, హరికృష్ణ, రవితేజ, వెంకటేష్, నితీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది: ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి హాజరై చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ో% రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ దత్తు, డిప్యూటీ తాసిల్దార్ వై. రామకృష్ణ, ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పిటీసి బింగి దేవదాస్ గౌడ్, సర్పంచలు, ఎంపిటిసిలు కేశెట్టి వెంకటేష్, సీక సాయి కుమార్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల ఆత్మ గౌరవ బహిరంగ సభ విజయవంతం

బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** హైదరాబాదులోని పేరేడ్ గ్రౌండ్లో ఆదివారం జరిగిన ముదిరాజుల ఆత్మగౌరవ బహిరంగ సభకు చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీల నుండి భారీ సంఖ్యలో ముదిరాజులు తరలివచ్చి విజయవంతం చేసినందుకు ముదిరాజ్ సంఘం చౌటుప్పల్ మండల నాయకులు బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిరాజ్ లకు న్యాయపరంగా, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ బిసి డి నుండి ఎ కు మార్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యకారులు గా ఉన్న ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని. కేంద్ర ప్రభుత్వ నిధులను గత తొమ్మిది సంవత్సరాలుగా ముదిరాజులకు అందనివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని. అట్టి నిధులను ముదిరాజులకు అందే విధంగా సహకరించాలని ఈ



సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. వీరితోపాటు ముదిరాజ్ సంఘం నాయకులు బొబ్బిళ్ళ కాళేశ్వర్ ముదిరాజ్, బొబ్బిళ్ళ సుభాష్ ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

## రాయపర్తి గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్ తో రైతు మృతి

**శుభ తెలంగాణ :** రాయపర్తి మండల కేంద్రంలోని , బాలు నాయక్ గ్రామపంచాయతీ పరిధిలో దున్య తండ గ్రామంలో భూక్య సోమ్లా నాయక్ (55)%ం/శీ% వశ్రం నాయక్ రైతు ఆదివారం మధ్యాహ్నం తన వ్యవసాయంలో బోరు దగ్గరికి వెళ్లి పొలానికి నీరు పెట్టే సమయంలో స్టార్టర్ తీసి స్విచ్ వేసే క్రమంలో కరెంటు సర్వీస్ వైరు తీగలు ఫెయిల్ అయి స్టార్టరుకు అనడంతో ఆకస్మికంగా ప్రమాదవశాత్తు అతడు మరణించారు. మరణించినటువంటి వ్యక్తి కి ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదనను వ్యక్తం చేశారు.



## రాష్ట్ర ప్రభుత్వం హిందూ పండుగల పట్ల పక్షపాత ధోరణి...

● కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి సోమవారం హయత్ నగర్ వార్డు కార్యాలయంలో అధికారులతో కలసి బతుకమ్మ చీరలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందూ పండుగల పట్ల పక్షపాత ధోరణి వ్యవహరిస్తుందని. కేవలం తెల్లరేషన్ కార్డు ఉన్న వారికే కాకుండా రాష్టంలోని మహిళలందరికీ చీరలు పంపిణీ చేయాలని వారు సూచించారు. అంతేకాకుండా ప్రతి ఏటా బతుకమ్మల చీరల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని, ప్రజల సమయాన్ని వృధా చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఏటా బతుకమ్మ చీరలపై వేచించే నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు వేయాలని వారు అభిప్రాయపడ్డారు.

## దళితులను మోసం చేసిన కేసీఆర్.

● రాహుల్ గాంధీ సేవా సమితి అధ్యక్షులు జన్ను. రాజు.



**శుభ తెలంగాణ :** మోసపూరిత హామీలతో, దళితులను ఆర్థికంగా మానసికంగా, నష్టపరిచి కెసిఆర్ దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొట్టాడని గూడూరు మండల రాహుల్ గాంధీ సేవాసమితి అధ్యక్షులు జన్ను రాజు పత్రికా ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ వాళ్ల కాళ్ల కింద తాకట్టు పెట్టుకుని దళితులను మానసికంగా గురి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ఖబర్దార్ అని కెసిఆర్ పతనం మొదలైంది దళితులమందరం ఏకమై ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదొద్దాం అని దళితులమందరం ఏకమై, తగిన గుణపాఠం చెబుదాం అంటూ దళితులకు జన్ను.రాజు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలకే గృహలక్ష్మి, దళిత బంధు,బర్ల లోన్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు, అన్ని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తే ఓటేసిన ప్రతి ఓటరు ఎక్కడికి పోవాలి,ఎవరికీ చెప్పుకోవాలి,ఆ బాధ ఏమని చెప్పుకోవాలి, ఓట్లు అడగడానికీ వచ్చిన గూడూరు మండల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారో చూడాలి అంటూ దళితులందరికీ దిశా నిర్దేశం చేశారు.

## సుభద్ర నగర్ నగర్ కాలనీలో పర్యటించిన్న: కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ సుభద్ర నగర్ లో కాలనీవాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. కాలనీ వాసులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వివరించగా కార్పొరేటర్ కాలనీ వాసులు తెలిపిన సమస్యలని పరిశీలించి, అదేవిధంగా కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కార్పొరేటర్ కాలనీ వాసులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు అప్పారావు, బీజేపీ నాయకులు సురేష్, సత్య శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది అక్రమ అరెస్టు తగదు

● చౌటుప్పల్ కోర్టు ఎదుట నిరసన తెలిపిన న్యాయవాదులు
● బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** న్యాయవాదిని అక్రమంగా అరెస్టు చేయడం తగదని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహ రెడ్డి అన్నారు. మేడ్చల్ కోర్టుకు చెందిన న్యాయవాది బిక్షపతిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులతో కలిసి చౌటుప్పల్ కోర్టు ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాది బిక్షపతిని అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ న్యాయవాది అయినా బిక్షపతికి నోటీసులు ఇవ్వకుండా, ఒక్కరోజులోనే అరెస్టు చేయడాన్ని ఖండించారు. పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టుపై వెంటనే విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాల పరమేష్, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, పిట్ల బిక్షమయ్య, జెల్ల రమేష్, జె.శేఖర్, స్వాతి, బడుగు శ్రీకాంత్, ఎండి ఖయ్యూం, సత్యనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
10 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎమ్మెల్యే సి డి పి ఫండ్స్ మరియు (ఎస్ డి ఫండ్స్) ప్రత్యేక నిధులతో 40 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ,ఇందిరా నగర్, శివాజీ నగర్ కాలనీ లలో రూ. 40 లక్షల రూపాయల అంచనావ్యయం తో ఎమ్మెల్యే సి డి పి ఫండ్స్ మరియు ( ఎస్ డి ఫండ్స్ ) ప్రత్యేక నిధులతో చేపట్టబోయే కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంఖుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ జవహర్ నగర్ కాలనీ, ఇందిరా నగర్, శివాజీ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే సిడిపి మరియు ఎస్ డి ఫండ్స్(ప్రత్యేక నిధులు) రూ.40 ,00 ,000 నలబై లక్షల రూపాయలను ఎమ్మెల్యే సి డి పి మరియు (ఎస్ డి ఫండ్స్ – ప్రత్యేక నిధుల ) నుండి 40 లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగినది అని , కమ్యూనిటీ హాల్ల ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనంలను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. కాలనీల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు .చందానగర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జవహర్ నగర్ ,ఇందిరా నగర్,శివాజీ నగర్ కాలనీల సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించి సహకరించిన ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు .

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు**

1.చందా నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లో రూ .10 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు

2. చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ లో రూ .20 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు

3. చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ కాలనీ లో రూ .10 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు

పైన పేర్కొన్న పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద కొండూరులో యాదవ సభ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రంలోని పెద్ద కొండూరు గ్రామంలో అఖిలభారత యాదవ సభ భవన నిర్మాణం కోసం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భవన నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అఖిల భారత యాదవ సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ తెలిపారు. పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మ మల్లేష్ యాదవ్ చేతుల మీదుగా సోమవారం నూతన భవనం కొరకు శంకుస్థాపన చేశారు. యాదవ భవన సభ భవన నిర్మాణం కోసం సహాయం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం పాండు రెడ్డి, గుండెబోయిన ఇస్తారి యాదవ్ ,శ్రీశైలం యాదవ్, మహేష్ యాదవ్, కిరణ్ యాదవ్ ,నాగేష్ యాదవ్, గుండెబోయిన లింగేష్ యాదవ్ ,లింగస్వామి యాదవ్ తదితరులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూనియర్ లైన్ మెన్ ఉద్యోగాన్ని సాధించిన ప్రతిభ కాలేజ్ విద్యార్థి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం విద్యానగర్ లో ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఇ టీ) కోర్సును యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, వర్కట్ పల్లి గ్రామానికి చెందిన రోండి విగ్నేష్ పూర్తి చేశాడు. ఇటీవల విడుదల చేసిన జూనియర్ లైన్మెన్ పోస్టుల్లో జిల్లావ్యాప్తంగా 79 వ, ర్యాంకు సాధించాడు. ఉద్యోగం సాధించిన విగ్నేష్ ను కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి సిలివేరు ధనలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్యసాధన కోసం కృషి చేయాలని తెలిపారు. వృత్తి విద్య కోర్సుల ద్వారానే విద్యార్థులు తమ భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపకులు బి పూజ, భరత్ కుమార్, సంతోష్ కుమార్, డి పూజ, శ్వేత, మమత, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త రాస్తే జర్నలిస్ట్ తల్లిదండ్రులపై బెదిరింపుల..?

● సర్పంచి తీరుపై భగ్గుమంటున్న జర్నలిస్టులు, ప్రజా సంఘాలు,



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**వార్త రాస్తే జర్నలిస్ట్ తల్లిదండ్రులపై ఇంటికి పిలిపించుకొని బెదిరింపులు చేస్తున్న సంఘటన మండలంలోని రామన్నగూడెంలో వెలుగులోకి వచ్చింది. సర్పంచి తీరుపై ప్రజా కుల సంఘాలు భగ్గుమంటున్నాయి. గ్రామంలో అక్రమాలపై కథనాలు రాసిన న్యూస్ ఇండియా విలేకరి పై, తల్లిదండ్రులపై గ్రామ సర్పంచ్ కొత్త రకం బెదిరింపులకు స్వీకారం చుట్టారు. రామన్నగూడెం గ్రామంలో గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందులో తీవ్ర అన్యాయం జరిగిందని గ్రామస్తులు, ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రతి పథకం సర్పంచ్ కనుసన్నల్లోనే ఎంపిక అవుతున్నట్లు, గ్రామస్తులు ఆరోపించడం పలు విమర్శలకు దారితీస్తుంది. పేద మధ్య తరగతి వర్గాలకు చెందిన కుటుంబాలకు (పూరిగుడిసే, పెంకటిల్లకు) గృహలక్ష్మి లో తీవ్ర అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆరోపించడం విశేషం. భవంతులు, భూమి ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు గ్రామంలోని వృద్ధురాలు పక్షవాతంతో, అనాధాలుగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబాన్ని గ్రామ సర్పంచి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనాధలుగా మారిన చిన్నారులపై ప్రత్యేక కథనం ప్రచురించిన న్యూస్ ఇండియా విలేకర్ పై, తల్లిదండ్రులపై గ్రామ సర్పంచి దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. సర్పంచి తీరు పట్ల గ్రామస్తులు మండల ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ఖండిస్తున్నారు. గ్రామ సర్పంచ్ రాజకీయ తీరు పై వివిధ పార్టీల నాయకులు రాబోయే రోజుల్లో గట్టి ఎదురు దెబ్బ తగలడం ఖాయమని ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టు పాత్ర గొప్పదని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.

# ఫ్యాన్ కలెక్షన్ ను తొలగించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి.




**ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి.**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.....మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా కళాశాల క్లాస్ రూంలో ఉన్న ఫ్యాన్ల కలెక్షన్ ను తీపించిన కళాశాల ప్రిన్సిపల్ కోటేష్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.... విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని, ఒకవైపు కొట్లాడుతుంటే దాన్ని పట్టించుకోకుండా జూనియర్ కళాశాల క్లాస్ రూమ్ లో ఉన్న ఫ్యాన్ కలెక్షన్ను ప్రిన్సిపల్ తీపించడం సరికాదని అన్నారు. విద్యార్థులకు చదువుకోవడానికి కళాశాల రూమ్ కి 6 ఫ్యాన్లు కేటాయిస్తే అందులో కనీసం 3 ఫ్యాన్లు కూడా నడిపించకుండా తన ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కోటేష్ పై చర్యలు తీసుకోవాలి. జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేక కళాశాలలో ఉన్న నీటి ట్యాంకును శుభ్రం చేకపోవడం, బాత్రూంలో టాప్స్ సరిగా లేకపోవడం, లైబ్రరీ ఓపెన్ చేయకపోవడం, కాలేజీ ఆవరణలో దుర్వాసన వస్తున్నాయని విద్యార్థులు ఇబ్బంది పడడం, ఇన్ని సమస్య ఉన్నా కూడా కాలేజీ ప్రిన్సిపాల్ నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వివరిస్తున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మండిపడ్డారు. కళాశాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ కేటాయించాలని, యూనిఫామ్ సకాలంలో అందించాలని అన్నారు. తక్షణమే ఫ్యాన్ కలెక్షన్ను తొలగించిన కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరి చర్యలు తీసుకోని, ఫ్యాన్ కలెక్షన్ ని తక్షణమే వేయించాలని హెచ్చరించారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, గణేష్, అరుణ్, దిలీప్, అనిల్, ముఖేష్, సాయి, వీరేష్, సంతోష్, సందీప్, జోహార్ లాల్, అరవింద్, దినేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన ను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సృజన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి పి హెచ్ సి వైద్య అధికారి శైలజ, మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అబీబ్ బాయ్, చింతకింది రవీందర్ గౌడ్, పద్మారావు, పొడుగు రాంబాబు, కృష్ణ యాదవ్ ,రమేష్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, రాంచందర్, వేణు గోపాల్ రెడ్డి,కవిత, నటరాజు, రమణయ్య, పవన్,గోపాల్ యాదవ్, రవి యాదవ్, గఫుర్, నర్సింహా రెడ్డి, మహేష్, అలీ, మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 27వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: శుభ తెలంగాణ :**

ఎన్నికలు సంభవిస్తున్న వేళ ప్రజాసేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలి

ఓటు అమూల్యమైనది ఆచితూచి ఓటు వేసి అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్

కొండాపూర్ డివిజన్ కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కట్టి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి 500 మందికి కంటి అద్దాలు అందజేయడం జరిగింది

రానున్న నెల 15 రోజుల్లో నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్స్ జరగనున్నాయి కావున యువత, మహిళలు, వృద్ధులు ,చదువుకున్న వారు, మేధావులు ,సాఫ్ట్వేర్ రంగ నిపుణులందరికీ ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా నియోజకవర్గంలో ప్రజల కష్టసుఖాలను, మంచి ,చెడులను ,పట్టించుకోని అభివృద్ధికి పాటుపడే నాయకున్ని ఎన్నుకోవాలని తెలుపుతూ సుపరిపాలన , అవినీతి అంతం కావాలంటే బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించగలరని తెలుపుతూ .ఈరోజు కొండాపూర్ డివిజన్ కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి 500 మందికి కంటి అద్దాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, జంగయ్య యాదవ్, ఆంజనేయులు సాగర్, చంద్రశేఖర్ యాదవ్, జయరాం ,రాములు గౌడ్, నరసయ్య , మల్లేష్ యాదవ్ ,రామ్ రెడ్డి, రంగన్న, మేరీ పార్వతి ,నాగుబాయ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ పోలీస్ కోలువుకు ఎంపిక



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని అరూర్ గ్రామానికి చెందిన మేడి మత్స్యగిరి ఇటీవల టీఎస్పీఎస్సీ వెలువరించిన కానిస్టేబుల్ ఫలితాలలో ఏఆర్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయినందుకు తమ గ్రామానికి చెందిన వ్యక్తి కానిస్టేబుల్ గా ఎంపికైనందుకు రైతు సంఘం జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి శాలువాతో సన్మానించి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జింకల మల్లేశం యువజన సంఘం నాయకులు బత్తిని వెంకటేశం కోయిగూర మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామస్తులు జాజుల రాజేష్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురయ్యారు. ఇట్టి వవిషయాన్ని వార్డుమెంబెర్ కాకి సుందరయ్య ఆకాశ ప్రజా ఫౌండేషన్ సభ్యులకి తెలియబరిచారు. వెంటనే ఆకాశ ప్రజా ఫౌండేషన్ టీం సభ్యులు, చైర్మన్ దుబ్బాక ఆకాశ్ రెడ్డి స్పందించి ప్రమాద బాధితుడికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. ప్రమాద భాదితుడు జాజుల రాజేష్ గౌడ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆకాష్ ప్రజా ఫౌండేషన్ డైరెక్టర్ సామిడి నాగరాజ్ రెడ్డి, సెక్రటరీ శంకర్ రెడ్డి, టీం సభ్యులు సుధీర్, పంతగి బోయ శ్రీను, అంతటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

● మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ కృషి ఫలితంగా నిధులు మంజూరు






**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శివాలయ పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి 40 లక్షలు మంజూరు చేసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ సోమవారం పత్రిక విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన శివాలయ పునర్నిర్మాణానికి నిధుల కేటాయింపు కొరకు స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలు కృషి చేశారని, ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం 32 లక్షలు మంజూరు చేయగా కంట్రీబ్యూషన్ గా తను ఎనిమిది లక్షలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అతి త్వరలోనే గ్రామ ప్రజల సహకారంతో దేవాలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన - సర్పంచ్



**శుభ తెలంగాణ :**మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ పేలపూడి మధు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తమ గ్రామానికి స్థానిక శాసన సభ్యులు గాధరి కిషోర్ కుమార్ గారి సహకారంతో నూతన హంగులతో భవనం నిర్మించుటకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీచీ=జు+టా%)నిధుల ద్వారా దాదాపు 20 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు అందులో భాగంగానే ఈ రోజు శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దిటీ సంధ్యారాణి సందీప్, నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, కసోజు శంకరమ్మ, బోయపల్లి సైదులు, వార్డు సభ్యులు దేందే యాదగిరి, బుంగ పరమేష్, తోంట సుగుణమ్మ, నాయకులు మల్లం అనిత, కట్టంగూరు సైదులు, బండ లింగయ్య, జిట్ట బిక్షం, రచ్చ శంకర్, వంగల రమేష్,జెట్టా కృష్ణ, జిట్ట లక్ష్మయ్య,బండ రామ నర్సయ్య, దిటి కృష్ణ,కడమంచి రాంబాబు, గ్రామ ప్రజా ప్రతినిధి లు, నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణి చేసిన సర్పంచ్



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం తడ్కల్ మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో సోమవారం సర్పంచ్ ఆసం లక్ష్మీ రవీందర్ చేతుల మీదగా బతుకమ్మ చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముత్యాల సాయిలు,ఉప సర్పంచ్ బుజ్జమ్మ సాయిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు చెలందరి మారుతి,డీలర్ నాందేవ్, సీనియర్ నాయకులు ఆసం శంకర్, మంగలి, గంగారం,సంద శంకర్,యువకులు శ్రీపతి చాకలి పందరి తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ ఇండియా కథనానికి స్పందన

**స్పందించిన అధికారులు.. మోరీలు పూడ్చివేత**



**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో వెళ్లే మార్గంలో వేసిన మొరిలను సోమవారం అధికారులు పూడ్చారు. న్యూస్ ఇండియా దినపత్రికలో అక్టోబర్ 4న గ్రామ సర్పంచ్ పనులు చేసిన ఉపసర్పంచ్ సంతకం పెట్టట్లేదని, ఏడాదిగా ఎదురుచూపులు అనే శీర్షికను మరియు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ ఆధ్వర్యంలో అధికారులే మోరీలను తీశారని అక్టోబర్ 7న న్యూస్ ఇండియా అనే శీర్షికను ప్రచురించగా దానిపై అధికారులు స్పందించారు. ఎంపీఓ సోమ్లాల్ మోరీలను పూడ్చి ఎస్సి హాస్టల్ కి వెళ్లే విద్యార్థులకు రహదారిని ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇలాంటి పునరావుత చర్యలకు పాల్పడవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

# బి అర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలి బహిరంగ సభ










**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగిన పాలకుర్తి నియోజకవర్గం సంక్షేమ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి, బి అర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు.

**కేటీఆర్ కామెంట్స్:**

- దయాకర్ రావు ని లక్ష ఓట్ల మెజారిటీ తో గెలిపిస్తం అన్నారు. ఇక నేను వెల్లోచ్చా... దయన్నను గెలిపిస్తమన్న రాష్ట్ర నియోజవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- కెసిఆర్ కు లెక్క కుదిరింది. ఇక 6 మనకు అచ్చొచ్చిన సంఖ్య
- కెసిఆర్ ముద్దుగా మూడో సారి ముఖ్య మంత్రి అయినట్లే
- మనసుతో అలోచించి ప్రజలు ఓటు వేయాలి
- తొమ్మిదిన్నర ఏళ్ల కిందట ఎట్లున్నది? ఇవ్వాళ ఎట్లున్నది? ఆలోచించండి
- సంక్షేమం, అభివృద్ధి, సాగు నీరు, తాగు నీరు ఏ విధంగా ఉన్నాయి? ఆలోచించండి
- దేశంలో రెండున్నర శాతం జనాభా ఉన్న రాష్ట్రం 30 శాతం అవార్డులు కొడుతున్నది
- ఇదంతా ఉత్తిత్తిగా వస్తుందా?
- సీఎం కెసిఆర్ డైరెక్షన్, మంత్రి ఎర్రబెల్లి కృషి తో తెలంగాణ ఇదంతా సాధించింది.
- సీఎం కెసిఆర్ స్ఫూర్తి గా నిలిచారు
- ఒకప్పుడు ఒక గంగాదేవి పల్లి మాత్రమే ఆదర్శ గ్రామంగా ఉంటే, ఇవ్వాళ రాష్ట్రంలో గ్రామాలన్నీ ఆదర్శంగా మారాయి
- గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కలిగాయి
- ట్రాక్టర్, ట్రాలీ, డంపింగ్ యార్డ్ వంటివెన్నో వచ్చాయి
- ఒకప్పుడు కరెంటు వస్తే వార్త, ఇవ్వాళ తెలంగాణ లో కరెంటు పోతే వార్త
- రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుంటే, ఒక అనుమానపు పక్షి, ఎంపీ ఏదేదో మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు బంపర్ ఆఫర్ ఇస్తున్న
- పాలకుర్తి లో కరెంటు వైర్లు పట్టుకోండి... కరెంటు ఎట్లుందో తెలుస్తుంది. తెలంగాణకు పట్టిన పీడ పోతుంది
- నాడు ఎంత ఘోరంగా పరిస్థితులు ఉండే. ఇవ్వాళ ఎట్లున్నది
- ఇంటింటికి నీళ్ళు ఇస్తా, ఇవ్వక పోతే ఓట్లు అడగను అనే దమ్ము ఎవరికి ఉంది? ఒక్క కెసిఆర్ కు తప్ప
- మంచినీళ్లు ఇవ్వాలని, సాగు నీరు ఇవ్వలేదు, పెన్షన్లు ఇవ్వలేదు.
- సంక్రాంతి కి గంగిరెద్దుల వాళ్ల లాగా వస్తున్నారు. రూపాయలు సరిపోతలేవని, డాలర్లు తో వస్తున్నారు
- దయాకర్ రావు కావాలా? చుట్టపు చూపుగా వచ్చే అమెరికా వాళ్ళు కావాలా? తేల్చుకోండి
- ఇస్తే వద్దనకుండా మంచిగా తీసుకోండి... ఓటు మాత్రం కారు గుర్తుకు వేయండి
- విమానం, ప్రమాణం, వదిలేయాలి ఓటు మాత్రం కారు కే వేయాలి
- కోటి మందికి కెసిఆర్ కిట్లు ఇస్తున్నందుకు...
- 70 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇస్తున్నందుకు...
- సర్కారు దవాఖానకు పోతే, సుఖ ప్రసవాలు జరుగుతున్నాయి
- ఏడాదికి 8,500 కోట్ల ఖర్చుతో
- అవాస స్కూల్స్
- కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ లాంటి పథకాలు ఇస్తున్నాం
- 60 ఏళ్లు చావగొట్టి న కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటున్నది
- కాంగ్రెస్ కు ఓటు వేస్తామా?
- రైతు బంధు దయాకర్
- కాంగ్రెస్ రాబందులు ఉన్నారు
- మంచినీరు కన్నీరు
- కారు బేకారు
- ఇప్పటిదాకా ఇచ్చింది కెసిఆర్
- రేపు వచ్చేది, ఇచ్చేది కెసిఆర్ మాత్రమే
- మీకు అపతి సంపతిలో ఆదుకునే దయాకర్ రావు
- ఇది రాష్ట్ర తల రాతను మార్చే ఎన్నిక
- సీఎం కెసిఆర్ సీఎం అయ్యే ఎన్నిక
- మన పార్టీ జాతీయ స్థాయికి ఎదిగే ఎన్నిక
- మన ఖ్యాతి ఢిల్లీ కి చేరే ఎన్నిక
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్:
- పాలకుర్తి నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన
- కాంగ్రెస్ నాయకులు మూర?ంగా మాట్లాడుతున్నారు
- వాళ్లు ఇవ్వాళ వచ్చి, రేపు పోయే వాళ్ళు
- వాళ్ళ మాయ మాటలు నమ్మొద్దు
- సీఎం కెసిఆర్, కేటీఆర్ ల దయవల్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన
- మీ ఆశీర్వాదంతో, సీఎం కెసిఆర్, కేటీఆర్ ల దయ వల్ల నేను పని చేసి, అనేక అవార్డులు గెలుచుకున్న
- ప్రజలకు మంచి పేరు తెచ్చిన. నేను తెచ్చుకున్న
- విద్య, వైద్యం, సాగు నీరు, తాగు నీరు, అభివృద్ధి, సంక్షేమం అన్నీ చేశాను. ఇంకా చేస్తాను
- ఇప్పటికే 6 సార్లు గెలిచిన, ఒకసారి ఎంపీ గా గెలిచిన... ఇప్పుడు పోటీ చేయాలా? వద్దా?
- మీ అందరి అభిమానంతో మళ్ళీ పోటీ చేస్తా, గెలుస్తా
- ఆయా! కేటీఆర్ గారు...
- మా పాలకుర్తి ఉద్యమ గడ్డ, ఇక్కడి నేతలు కొందరికి తగిన గుర్తింపు రాలేదు. కనీసం 10 మంది నాయకులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇప్పించాలి.
- అంతకుముందు తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి సభా వేదిక వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర భారీ ఎత్తున బైక్ ర్యాలీ జరిగింది.
- ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీలు ఒద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, మాలోత్ కవిత, జెడ్పీ చర్మన్లు బిందు, గండ్ర జ్యోతి, సుధీర్ కుమార్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి,
- ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్. సుధాకర్ రావు, రాష్ట్ర చైర్మన్లు, ఉమ్మడి జిల్లా నాయకులు, పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నేతలు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన అశేష ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఒత్తిడి లేని విద్య అందించడమే లక్ష్యం

**జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ**

**శుభ తెలంగాణ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒత్తిడి లేని విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తనిఖీ చేశారు. కళాశాల రికార్డులు, అధ్యాపకుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు.విద్యార్థులకు సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. అధ్యాపకులు విద్యార్థుల యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ,ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో ఉతీర్ణత పొందే విధంగా ప్రతి అధ్యాపకుడు పాటుపడాలని సూచించారు.




ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మొదటి సంవత్సరం లో ఇంగ్లీష్ ప్రాక్టికల్ కు 20 మార్కులు,థియరీకి 80 మార్కులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. నారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కిసాన్ మోర్చా శ్రేణుల సమావేశం

**శుభ తెలంగాణ :**తొర్రూర్ డివిజన్ కేంద్రము లోని నెల్లికుదురు మండల పట్టణానికి చెందిన బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో లొ జరిగిన సమావేశం లో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు బీరవెల్లీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.,కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ ద్వార కృష్ణా నది జలాల తెలంగాణ వాటాను ఐదు వందల యాబై టిఎంసి లు వచ్చే హక్కు ను కేవలం రెండు రెండు డెబ్బై టిఎంసి లకే తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకున్న,తిరిగి మన రాష్ట్ర వాటా ను కృష్ణా నది జలాల ను వినియోగించే హక్కును కల్పించినందుకు,మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి లో ఉన్న ములుగు అసెంబ్లీ నియోజక వర్గం లో శ్రీ సమ్మక్క సారక్కగిరిజన కేంద్ర విశ్వ విద్యాలయం స్థాపన కు తొమ్మిది వందల యాబై కోట్ల నిధులు ఇచ్చినందుకు ,అదే విధంగా పద్దెనమిది సామాజిక బలహీన వర్గాల కు నూటనలభై చేతి వృత్తుల వారికి విశ్వ కర్మ యోజన పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర%శీ% లొ సుమారు పదిలక్షల లబ్ధిదారుల%ఎ%కు సహాయం అందించే వెసలు బాటు కల్పించినందుకు,మహబూబాబాద్,డోర్నకల్, అసెంబ్లీ నియోజక వర్గం శాసన సభ్యుల విజయాని కి అహర్నిశలు కృషి చేస్తామని మోడీ నాయకత్వం ను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర పార్టీ ఇచ్చే ఆదేశాను సారం శాసన సభ్యుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలియ చేశారు..ఈ సమావేశం లో జిల్లా కార్య వర్గ సభ్యులు శ్రీ నాగయ్యశాస్త్రి గార్లపాటి దేవేందర్ రెడ్డి ఓబిసి మోర్చ మహబుబాబాద్ అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ,పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి చుక్కల నరేష్,మరిపెడ మండల అధ్యక్షులు భూక్య గోపికృష్ణ,ప్రధాన కార్యదర్శి కట్టోజుగంగాధర్,జి రాములు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గిరిజన మోర్చ మరిపెడ మండల అధ్యక్షులు భూక్య సుధాకర్ నాయక్,నాయక్,తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com